01ATP28F_01ATP28F.qxd 28-08-2025 PM 11:14 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శుక్రవారం 29 ఆగష్టు 2025 పేజీలు : 04

బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

బాల్య వివాహాల నివారణ పై మాట్లాడుతున్న కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 28 ప్రభాతవార్త

బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి బాల్య వివాహాల నివారణపై సమన్వయ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో ప్రతిరోజు ఒక అంశానికి సంబంధించి ప్రతి శాఖ నుంచి విజయగాథని నాలుగు లైన్లుగా పొందుపరిచి దానికి సంబంధించిన ఫోటోలను అప్లోడ్ చేసే విధంగా చూడాలని తెలిపారు. అధికారులు అందరూ కూడా ఐగాట్ యాప్ ను వినియోగించి అందులో బాల్య వివాహాలకి సంబంధించి శిక్షణలు ఏమైనా ఉంటే అందరూ షేర్ చేసుకోవాలని తెలిపారు. డిఆర్డిఏ మరియు మెప్మా మరియు లీడ్ బ్యాంక్ మేనేజర్ ద్వారా కిషోరి బాలికలకు ఎలాంటి పథకాలు ఉన్నాయో తెలియజేస్తూ ఏడు రోజులలో ఇందుకు సంబంధించిన నివేదిక ఇవ్వాలని, వాటిని జిల్లాలో అందరికీ ఉపయోగపడేలాగా వినియోగించాలని తెలిపారు. ప్రతి గ్రామంలోనూ రెండు వారాలలోపు బాల్యవివాహాల నిషేధంపై వాల్ పెయింటింగ్స్ వేయడం పూర్తి చేసి నివేదిక అందించాలని జడ్పీ సీఈఓని ఆదేశించారు. పోలీస్ శాఖ వారి నుంచి బాల్య వివాహాలకు సంబంధించిన జిల్లాలో ఎన్ని బాల్యవివాహాలు జరిగాయి, ఎన్ని ఎఫ్ఐఆర్ నమోదు అయ్యాయి, ఎన్ని బైండోవర్సు జరిగాయి అన్న నివేదిక అందించాలని ఆదేశించారు. డిస్ట్రిక్ రిజిస్టర్ ప్రతి నెల సమావేశానికి హాజరు తప్పనిసరిగా కావాలని, అలాగే వివాహాలు రిజిస్టర్ చేసేటప్పుడు ఆన్లైన్లో నమోదైన వివాహాల రిపోర్ట్ తీసుకొని మీటింగ్ అటెండ్ కావాలని తెలిపారు. రెడ్స్ ఎన్జీవో వారు ఒక వివాహాన్ని రిజిస్టర్ ఆఫీస్ లో రిజిస్టర్ చేయించాలని, ఒక వివాహాన్ని రిజిస్టర్ చేయించడానికి, అందుకు ఎలాంటి ఆధారాలు అవసరం అవుతున్నాయి అన్నది వచ్చే సమావేశంలో తెలపాలన్నారు. వచ్చే సమావేశంలో డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ ఆఫీసర్ జువెనైల్ జస్టిస్ బోర్డు గురించి ప్రజెంటేషన్ ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా ముందుగా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.నాగమణి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అభివృద్ధి సూచికను క్షుణ్ణంగా వివరించారు. ఐసిడిఎస్ శాఖ డిస్టిక్ మిషన్ వాత్సల్య , మిషన్ శక్తి కోఆర్డినేటర్ డా.బి.ఎన్ శ్రీదేవి జిల్లాలో జరుగుతున్నటువంటి బాల్య వివాహాల నివారణ కార్యక్రమాల గురించి క్షుణ్ణంగా వివరించారు. జూన్ 26వ తేదీన జరిగిన సమావేశంలో ఏఏ డిపార్ట్మెంట్ కు జిల్లాలో బాల్యవివాహాలు జరగకుండా చూడడానికి ఏమి బాధ్యతలు అప్పగించారు అన్నదానిపై సమీక్షించడం జరిగింది. ఈ సమావేశంలో సిడబ్ల్యూసి చైర్ పర్సన్ మేడా రామలక్ష్మి, జడ్పీ సీఈఓ శివశంకర్, డివిఈఓ వెంకట రమణ నాయక్, మెప్మా పిడి విశ్వజ్యోతి, డిపిఓ నాగరాజునాయుడు, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, రెడ్స్ ఎన్జీవో

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

భానుజ, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ నుంచి ఇన్చార్జి డిఎంహెచ్ఓ, డి.ఎస్.పి మహిళా పోలీస్ స్టేషన్, జిసిడిఓ, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, డిఆర్డిఏ అసిస్టెంట్ ఎడి, రిజిస్టర్ ఆఫీస్ నుంచి సీనియర్ అసిస్టెంట్, ఆర్డిటి ఎన్జీవో, జన శిక్షణ సంస్థ, కాజీలు, మరియు పాస్టర్లు, పురోహితులు, డిసిపియు మరియు చైల్డ్ హెల్ప్ లైన్ సభ్యులు పాల్గొన్నారు.

పారిశ్రామిక రంగాన్ని పటిష్ట పరచండి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్

- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీ సత్యసాయి జిల్లా, ఆగస్టు 28, ప్రభాతవార్త ప్రతినిధి

శ్రీ సత్యసాయి జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేయాలని జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ మాట్లాడుతూ, జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అయిన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రియల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా.. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రాత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు. పరిశ్రమల ప్రమోషన్ కు సంబందించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపణపై అవగాహన పెంపొందించాలన్నారు.

సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా క్రొత్తగా పరిశ్రమల స్థాపన కై వచ్చిన అనుమతులను సమీక్షించారు. వివిధ పరిశ్రమలకు సంబంధించి రాయితీలను మంజూరు చేయడం జరిగింది. పెట్టుబడి రాయితీ కింద 20 యూనిట్ల కు రూ. 10 కోట్ల 6 లక్షలు, వడ్డీ రాయితీ కింద 3 యూనిట్లకు రూ.3. లక్షలు 64 వేలు మంజూరు చేశారు. జిల్లా లో ప్రపంచ బ్యాంకు వారి ఆర్థిక సహకారంతో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యములో ర్యాంప్ పతకము ద్వారా వివిధ అవగాహన సదస్సులను విజయవంతగా నిర్వహించడం జరిగిందని పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ కలెక్టర్ కు వివరించారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం జె. నాగరాజ , జిల్లా ఫ్యాక్టరీల అధికారి రాధాకృష్ణ, ఏపీఐఐసీ జెడ్ ఏం, విద్యుత్ శాఖ ఏ ఈ, ఏపీ ఎస్ ఎఫ్ సి బ్రాంచ్ మేనేజర్ అన్సారీ, జిల్లా కల్యుషనివారణ అధికారి, డిపివి సమత, ఉద్యాన శాఖ డిడి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు, పెన్షన్లు, ఇంటి స్థలాలు : మంత్రి సత్య కుమార్ యాదవ్

ధర్మవరం, ఆగస్టు 28, ప్రభాతవార్త

జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కొరకు తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం శ్రీ సత్యసాయి జిల్లా ఏపీయుడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య, డి. బాబు ఆధ్వర్యంలో ధర్మవరం ఏపీయూడబ్ల్యూజే రెవెన్యూ డివిజన్ కమిటీ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను ఎన్డీఏ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న హిందూపురం డివిజన్ ఏపీయుడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి రాజగోపాల్ కు ధర్మవరం ఏపీయుడబ్ల్యూజే కమిటీ సహకారంతో రూ.25000ల ఆర్థిక సహాయాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతులమీదుగా అందజేశారు. దీంతో రాజగోపాల్ అనారోగ్య పరిస్థితిని మంత్రి సత్యకుమార్ యాదవ్ అడిగి తెలుసుకుని ఆయనను పరామర్శించడంతో పాటు రాము అండగా ఉంటామని అధైర్య పడవద్దని ధైర్యం చెప్పారు. వెంటనే అప్పటికప్పుడు తన వంతుగా మరో రూ.25000 ఆర్థిక సహాయంను తక్షణం రాజగోపాల్కు అందించారు. దీంతో ఏపీయూ డబ్ల్యూజే తరపున రూ.25000మరియు మంత్రి తరుపున రూ.25000 వెరసి రూ.50000లను అనారోగ్య బాధితుడు రాజగోపాల్ కు అందజే యడం జరిగింది. ఈ మేరకు మంత్రి దృష్టికి పాత్రికేయులు పలు సమస్యలు తీసుకెళ్లగా మంత్రి సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సాధించి అర్హులైన పాత్రికేయులందరికీ ఇంటి పట్టాలు అందజేయడానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. అర్హులైన పాత్రికేయులకు అక్రిడేషన్ , ఇంటి ఎస్ స్థలాల పంపిణీ గురించి స్వయంగా ముఖ్యమంత్రి తరుచూ తమతో చర్చిస్తున్నారన్నారు. అలాగే రైల్వేలో 50శాతం సబ్సిడీతో పాస్ సౌకర్యం కల్పించడానికి మంత్రితో చర్చించగా సానుకూలంగా స్పందించా రన్నారు. విలేఖరుల కు సంబంధించిన ఆరోగ్య భీమా పథకం అన్ని కార్పోరేట్ హాస్పి టల్లో అమలయ్యే విధంగా తగు చర్యలు తీసుకుంటామ న్నారు. ఇప్పటికే జర్నలిస్టులకు సంబంధించిన అన్ని అంశాలపై ముఖ్యమంత్రితో చర్చిస్తున్నామనీ, త్వరలో కార్యరూపంలోకి తీసుకు రాబోతున్నట్లు తెలియజేశారు. జర్నలిస్టుల కొరకు మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలని, కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబుకు సూచించారు. ధర్మవరంలో ఏపీయు డబ్ల్యూజే ప్రెస్ క్లబ్ కు స్థలం కేటస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జీ.వి నారాయణ, ధర్మవరం రెవెన్యూ డివిజన్ అధ్యక్షులు జానపాటి మోహన్, సీనియర్ నాయకులు భుజంగరావు, జిల్లా ఉపాధ్యక్షులు జయనందన్ రెడ్డి, రమేష్ నాయుడు ధర్మవరం ఉపాధ్యక్షులు గోల్డ్ ప్రసాద్, విశాలాంధ్ర రాఘవ, చింతా రమణ, జిల్లా నాయకులు జయశంకర్,కళ్యాణ్, పామాల నాగేంద్ర, ఓబులపతి, హిందూపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు, డివిజన్ యూనియన్ అధ్యక్షులు చింతా నాగేంద్ర, జిల్లా నాయకులు విశాలాంధ్ర రంగనాథ్ తదితరులు పేర్కొన్నారు.

పట్టుదలతో ప్రభుత్వ కొలువులు..!!

- పులుగుట్టపల్లి పెద్ద తండా నుండి ఈ ఏడాది నలుగురు ఎంపిక - పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న తల్లిదండ్రులు

రాజేష్‌నాయక్

రాఘవనాయక్

శ్రీనివాస్‌నాయక్

జ్యోతిబాయి

గుంతకల్లు, ఆగస్టు 28 ప్రభాతవార్త

ఊరి పరిస్థితులు పట్టుదలను పెంచాయి. తమ తల్లిదండ్రులు పడుతున్న కష్టాలను కళ్లారా చూసి కసితో చదివారు. ఇబ్బందులను అదిగమించి అనుకున్న లక్ష్యాలను సాధించారు. మండలంలోని మజారా తండా అయిన పులుగుట్టపల్లి పెద్ద తండా నుండి ఏకంగా నలుగురు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించి శహబాష్ అనిపించుకున్నారు. సాధారణంగా తండాలలో సొంత వ్యవసాయ భూములు తక్కువ. కొండ గుట్టల్లోని ప్రభుత్వ భూములను తాత్కాలికంగా సాగు చేసుకుంటూ జీవనం సాగించాలి. అది కూడా ఒకటి రెండు పంటలు తప్ప సాగు చేయడానికి అవకాశం వుండదు. వర్షాల మీదే ఆధారపడి సాగుచేసిన ఆ పంటలు కూడా సక్రమంగా పండవు. రాత్రింబవళ్లు కాపలా వుండకపోతే పంటలు అడవి పందుల పాలవుతుంటాయి. దీంతో చేసేదిలేక ఇతర ప్రాంతాలకు రోజువారి కూలీ కెళ్ళి జీవనం సాగించాలి. అయినా సరే వారి పిల్లలను మాత్రం ఉన్నత చదువులు చదివించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే స్థాయికి తీసుకెళుతున్న ఆ తల్లిదండ్రులు పలువురికి ఆదర్శమనే చెప్పాలి. మునినాయక్, లక్ష్మీ దంపతులకు ముగ్గురు కుమారులు. ఇద్దరు ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగా, చిన్న కుమారుడు బి.రాజేష్‌నాయక్ కూడా ఈ ఏడాది ఉపాధ్యాయ పోస్టు (ఎస్‌జిటి) సాధించాడు. మునేనాయక్, దేవిబాయిల కుమారుడు రాఘవనాయక్ జనరల్ కేటగిరిలో 147 మార్కులు సాధించి కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. రామీల్‌నాయక్, జయమ్మల కుమారుడు శ్రీనివాస్‌నాయక్ చత్తీస్‌ఘడ్‌లోని గ్రామీణ బ్యాంకులో క్లర్క్ ఉద్యోగం సాధించాడు. అలాగే రాయలసీమ జోన్-4లో ఎస్‌టి కేటగిరి ఉమెన్స్ కోటాలో పిజిటి ఉద్యోగానికి 4 జిల్లాల అభ్యర్థులు పోటీపడగా జ్యోతిబాయి ఆ పోస్టు సాధించింది. ఈమె భర్త గోవిందునాయక్ రైల్వేలో టీటీగా పనిచేస్తున్నాడు.

ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో అర్ధరాత్రి తాగుబోతుల వీరంగం

పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి సవిత

భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి

హిందూపురానికి అరుదైన ఘనత

4 >>

స్వయం సహాయక సంఘాలకు ..113 కోట్ల రుణాల మంజూరు

- మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి.

అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న మంత్రి

ధర్మవరం రూరల్ ఆగస్టు 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి, సత్యకుమార్ యాదవ్ ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ) టీమ్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మెప్మా శిదీలు, దివీలు, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వ పాలనలో స్వయం సహాయక సంఘాలకు అన్యాయం జరిగిందని, అప్పటి పాలకులు సరైన దృష్టి పెట్టకపోవడం వల్ల అభివృద్ధి కుంటుపడిందని గుర్తు చేశారు. అయితే, ప్రస్తుత కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ధర్మవరం పట్టణంలోని స్వయం సహాయక సంఘాలకు ..113 కోట్ల భారీ రుణాలు మంజూరు చేయడం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబనకు కొత్త దారులు తెరవబడ్డాయని తెలిపారు. సమావేశంలో ధర్మవరం పట్టణంలోని 2,488 స్వయం సహాయక సంఘాల స్థితిగతులపై సమీక్ష చేపట్టారు. వీటిలో 25,404 మంది సభ్యులు ఉన్నారని, కులవారీగా పరిశీలిస్తే బీసీ సంఘాలు 1,765 - 17,967 సభ్యులు, ఓసీ సంఘాలు 305 - 3,137 సభ్యులు, ఎస్సీ సంఘాలు 96 - 979 సభ్యులు, ఎస్టీ సంఘాలు 33 - 344 సభ్యులు, ఇతర వర్గాలు 289 - 2,977 సభ్యులు ఉన్నారని వివరించారు. గ్రేడింగ్ ప్రకారం 2,280 సంఘాలు తి గ్రేడ్, 177 సంఘాలు తీ గ్రేడ్, 10 సంఘాలు ది గ్రేడ్, 21 సంఘాలు దీ గ్రేడ్ కింద ఉన్నాయని వెల్లడించారు. బ్యాంకు రుణాల పురోగతిని కూడా సమీక్షించారు. 201920 నుంచి ఇప్పటివరకు పట్టణంలోని సంఘాలకు మొత్తం ..325.47 కోట్ల రుణాలు మంజూరు కాగా, వాటిలో 202425 ఆర్థిక సంవత్సరంలోనే సుమారు ..113 కోట్లు అందించడమే ప్రత్యేకత అని అన్నారు. సంఘాలు సమయానికి రుణాలను తిరిగి చెల్లించేందుకు కృషి చేయాలని, రికవరీ రేటును పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా, పట్టణంలోని వీధి విక్రయదారుల (స్ట్రీట్ వెండారస్) సంఖ్య, వారికి లభిస్తున్న శిలీ స్వానిధి పథకం ప్రయోజనాలపై కూడా సమీక్ష జరిగింది. ఇప్పటివరకు 2,986 మంది లబ్ధిదారులకు ..58 లక్షల రుణాలు మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. తృప్తి కాంటీన్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల పురోగతిని కూడా మంత్రి పరిశీలించారు. పేదలకు తక్కువ ధరలో పోషకాహార భోజనం అందించే తృప్తి కాంటీన్ పథకాన్ని వేగవంతంగా విస్తరించాలని సూచించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి తప్పనిసరిగా జరిగేలా కృషి చేయాలి. సమగ్ర అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ సంకల్పం మాత్రమే కాకుండా ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత ముఖ్యమైంది. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పట్టణం ఆర్థికపరంగా, సామాజికపరంగా కొత్త దశకు చేరుకుంటోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ప్రాజెక్టు డైరెక్టర్ మెప్మా పద్మావతి, టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్ విజయభాస్కర్, సి.ఎం.ఎం లక్ష్మీనారాయణ, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

23 లక్షల విలువగల దోపిడి బంగారాన్ని పట్టుకున్న పోలీసులు

బస్సులో ప్రయాణించే మహిళలే ముఠా టార్గెట్

కనేకల్లు ఆగస్టు 28 ప్రభాతవార్త

దొంగలించిన బంగారాన్ని చూపుతున్న ఎస్పీ మరియు సీఐ ఎస్ఐ

బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులను టార్గెట్గా చేసి 23 లక్షల విలువగల బంగారాన్ని దోపిడీ చేసిన నలుగురు ముఠా సభ్యులను శాఖ చక్యంగా రాయదుర్గం కనేకల్లు బొమ్మనహాలు పోలీసులు పట్టుకొని బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను జిల్లా ఎస్పీ జగదీష్ కనేకల్ బొమ్మనహాళ్ ఎస్సైల ఆధ్వర్యంలో వివరాలను వివరించారు. గత వారంలో కనేకల్ లో ప్రయాణికు నుండి బంగారా న్ని దోపిడి ముఠా వివరాలను వివరించారు . దోపిడి ముఠా సభ్యులు కనేకల్ బస్టాండ్ కి వచ్చి బస్టాండ్ లో ఓ మహిళను చేతిలో బంగారు నగలు బ్యాగును జాగ్రత్తగా దాచాడని గమనించారు . బంగారు నగలతో కన్యకల బస్టాండ్ లో మహిళ ఎక్కిన బస్సు నే దోపిడీ ముఠా సభ్యులు ఎక్కారు బస్సు రద్దీగా ఉన్న సమయంలో శాఖ చక్యంగా బ్యాగ్ జిప్పు తెరిచి 70 గ్రాముల బంగారాన్ని ఒక లాంగ్ చైన్ 50 గ్రాములు నెక్లెస్ ను దొంగలించారు. వీటి విలువ సుమారు 12 లక్షలు ఉంటుందన్నారు. అలాన్ అలాగే ఒక మహిళ కళ్యాణ్ దుర్గం బస్టాండ్ లో బస్సు ఎక్కి ఒంటరిగా ప్రయాణిస్తున్న ఓ మహిళను అనుసరించిన ముఠా సభ్యులు ఆమెతోపాటు బస్సు ఎక్కారు. బస్సు కనేకల్ క్రాస్ రాగానే ఆమె దిగడానికి ప్రయాణించిన ఆమెకు అడ్డంగా నిలబడి బస్సు ముందుకు వెళ్లేలా చేశారు. ఒక నిర్మానుషమైన ప్రదేశంలో బస్సును ఆపి అక్కడ మహిళతో పాటు దిగారు ఆ మహిళకు దోపిడీ నిందితులు కత్తితో బెదిరించి 10.75 గ్రాముల బంగారు ఆభరణాలు పెట్టిన సుమారు 11 లక్షలు విలువగల నగలను దొంగలించారు. ఈ ముఠా సభ్యులను సీఐ వెంకటరమణ కు వచ్చిన సమాచారం మేరకు కనేకల్ ఎస్సై నాగ మధు బొమ్మనహాల ఎస్సై నాగమధు పిఎస్ఐ నారాయణరెడ్డి ప్రత్యేక బంధాలుగా ఏర్పడి పక్క సమాచారంతో కనేకల్ ఎర్రగుంట క్రాస్ వద్ద ముఠా సభ్యులను అరెస్టు చేసి వారి వద్ద బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు అని ఎస్పీ జగదీష్ వివరించారు. ఒంటరిగా బస్సులో నగలతో ప్రయాణిస్తున్న మహిళలు అప్రమత్తంగా ఉండాలని అలాంటి ప్రయాణికులతో మహిళల్లే టార్గెట్ గా మహిళలుగా ముఠా ఏర్పడిన పూసలు గాజులు అమ్ముకునే ఒకే కుటుంబానికి చెందిన దొంగలు ఈ దొంగతనాలకు పాల్పడుతున్నారు ప్రజలకు ఎలాంటి అనుమానం కలిగిన డయల్ 100 మరియు 112 కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. చాకచక్యంగా దొంగల్ని పట్టుకొని బంగారు నగలను స్వాధీనం చేసుకున్న రాయదుర్గం సిఐ వెంకటరమణ అని కనేకల్ ఎస్సై నాగమధు బొమ్మనల్ ఎస్సై నబి రసూల్ జిల్లా ఎస్పీ అభినందించారు. కనేకలలో ఎస్ఐ నాగ మధు ఆధ్వర్యంలో వివిధ కేసులను ఛేదించడం పట్ల ప్రజలు వారిని అభినందిస్తున్నారు

ప్రశాంతంగా డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలన

- మొత్తం 625 మంది అభ్యర్థులకు కాల్‌లెటర్‌ల పంపిణీ - 16 టీంలతో సర్టిఫికెట్ల పరిశీలన

- ప్రక్రియను పరిశీలించిన జిల్లా అబ్జర్వర్, డీఈవోలు - గ్రీవెన్స్‌కు ప్రత్యేక అధికారి నియామకం

సర్టిఫికెట్లు పరిశీలనకు వచ్చిన అభ్యర్థులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త

నగర శివారు ఆలమూరు రోడ్డులో ఉన్న శ్రీ బాలాజీ పీజీ కళాశాలలో గురువారం ఉదయం 9 గంటలకు మెగా డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలన ప్రక్రియ ప్రారంభమైంది. అభ్యర్థులకు సబ్జెక్టుల వారిగా కొంతమంది పిలిచి 16 టీం సభ్యులతో సర్టిఫికెట్లను పరిశీలన చేసి వెంటనే అక్కడే కంప్యూటర్ లో ఆన్ లైన్ చేశారు. ఈ ప్రక్రియకు 625 మంది అభ్యర్థులను ఆహ్వానించినట్లు జిల్లా అబ్జర్వర్ ,జేడీ సుబ్బారావు, డీఈవోలు ఎం. ప్రసాద్ బాబు, కిష్టప్ప తెలిపారు. అభ్యర్థులు ఆన్లైన్లో అప్లోడ్ చేసిన అన్ని సర్టిఫికెట్లను పరిశీలించడం జరిగింది. అదేవిధంగా కొందరు అభ్యర్థులు రెండు నుండి నాలుగు పోస్టులకు అర్హత సాధించడంతో అన్ని పోస్టుల సర్టిఫికెట్లలో కొన్ని సర్టిఫికెట్లు మర్చిపోయి ఉంటే వారు తెప్పించుకోనేలా అధికారులు అవకాశం ఇచ్చారు. దీంతో అభ్యర్థులు ఊపిరి పిలుచుకున్నారు. ఈప్రక్రియ అర్ధరాత్రి వరకూ కొనసాగింది.

సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ పరిశీలన :

మెగా డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ ను జిల్లా అబ్జర్వర్, జేడీ సుబ్బారావు, జిల్లా విద్యాశాఖ అధికారులు ఎం.ప్రసాద్ బాబు ,కిష్టప్ప పరిశీలించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అక్కడే ఉంటూ టీం సభ్యులు ఏ విధంగా సర్టిఫికెట్ల పరిశీలన చేస్తున్నారో అని పరిశీలించడం జరిగింది. అదేవిధంగా అభ్యర్థులకు ఏమైనా సమస్యలు ఉంటే వారితో రాతపూర్వకంగా రాయించుకొని రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి చెరులు తీసుకుంటామని తెలియజేశారు.

క్యాస్ట్ సర్టిఫికెట్ పరిశీలనకు సంక్షేమ శాఖ అధికారులు :

మెగా డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలనలో భాగంగా క్యాస్ట్ సర్టిఫికెట్ పరిశీలనకు సోషల్ వెల్ఫేర్ కు సంబంధించి కళ్యాణదుర్గం అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రామ్మోహన్, ఎస్టీ వెల్ఫేర్ అధికారులు, బీసీ వెల్ఫేర్ కు సంబంధించి కళ్యాణదుర్గం అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ గంగాద్రి, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రామ సుబ్బారెడ్డి, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ పర్యవేక్షకులు అనిల్, రెవెన్యూ శాఖ డిప్యూటీ తహసిల్దార్లు హాజరయ్యారు.

సిఐ శేఖర్ ఆధ్వర్యంలో బందోబస్తు :

మెగా డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ సజావుగా జరగడానికి అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ శేఖర్ ఆధ్వర్యంలో ఎస్సై తో పాటు పలువురు పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

అభ్యర్థులకు సదుపాయాలు ఏర్పాటు :

జిల్లా విద్యాశాఖ అధికారులు శ్రీ బాలాజీ పీజీ కళాశాల యాజమాన్యం సహకారంతో సర్టిఫికెట్ల పరిశీలనకు వచ్చిన అభ్యర్థులకు వసతులు కల్పించారు. షామియా, కుర్చీలు, చల్లని త్రాగనీరు, ఉచిత భోజనం,

సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా అబ్జర్వర్, జేడీ సుబ్బారావు, డీఈఓలు ప్రసాద్ బాబు, క్రిష్టప్ప

మరుగుదొడ్లు తదితర సదుపాయాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా మెడికల్ సిబ్బంది కూడా అవసరమయ్యే మంద

కార్యకర్త కుటుంబానికి అండగా మంత్రి సవిత.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రొద్దం. ఆగస్టు 28 ప్రభాతవార్త

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని పెనుకొండలోని మంత్రి కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తెలియజేసింది మండల పరిధిలోని చిన్న మంతూరు గ్రామానికి చెందిన వడ్డే వెంకటేష్ కుమారుడు సాయి కళ్యాణ్ బీటెక్ చదువుకుంటున్న సందర్భంలో తీవ్ర అనారోగ్య బారిన ఆసుపత్రిలో చికిత్స కోసం దాదాపు 20 లక్షల రూపాయలు చికిత్స కోసం ఖర్చు చేయడం జరిగిందని ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది ఉందని పవన్ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా సీఎం సహాయ నిధి కింద 5,32,000 రూపాయల చెక్కును మంత్రి సవిత బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది అదేవిధంగా మంత్రి సవిత తో పాటు దాతలు 2,25,000 రూపాయల నగదును బాధిత కుటుంబాలకు అందజేసే ఔదార్యాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఆలయానికి నిర్మాణానికి రూ 4,50,000 విరాళం

విరాళం అందజేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్ ఆగస్టు 28 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని గాంధీ కూడలి వద్ద నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి బెంగళూరుకు చెందిన రాధాకృష్ణ ట్రాన్స్పోర్ట్ అధినేత ఎస్ఎం గాయత్రి కుమారుడు రాజ్ కుశల్, లహరి గురువారం ఆలయ కమిటీ సభ్యులకు 4,50,000 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ మూలవిరాట్ కు విరాళం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దాతలను శాశ్వత సభ్యత్వం ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

పురుషోత్తమరెడ్డిని పరామర్శించిన బాలాజీ

పురుషోత్తమరెడ్డితో బాలాజీ మనోహర్ తదితరులు.

హిందూపురం ఆగస్టు 28 ప్రభాతవార్త

ఎంపీపీనీ పరామర్శించిన బాలాజీ మనోహర్ చిలమత్తూరు ఎంపీపీ పురుషోత్తం రెడ్డి పై ఇటీవల తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు దాడి చేశారు. దీంతో హిందూపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాలాజీ మనోహర్ గురువారం చిలమత్తూరు లోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో చిలమత్తూరు ఎంపీపీ పురుషోత్తం రెడ్డిని పరామర్శించారు. ఎంపీపీ పై జరిగిన అక్రమ దాడిని బాలాజీ మనోహర్ ఖండించారు. ఈ కార్యక్రమంలో అమానుల్లా, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదల పాలిట వరం

బిజెపి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్

తాడిమర్రి ఆగస్టు 28 (ప్రభాతవార్త

చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి సత్య కుమార్

పేద ప్రజలకు మెరుగైన కార్పొరేట్ వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని బిజెపి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్ అన్నారు.అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురు నిరుపేదలకు గురువారం ఎన్డీఏ కార్యాలయం లో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతులమీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని అందులో మండలానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు 5,16,176 రూపాయలు చెక్కుల రూపంలో అందజేయడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు ప్రత్యక్షంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతులు మీదుగా అందజేయడం శుభ పరిణామం అని ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు. అరకొర ఆదాయముతో మెరుగైన వైద్య సేవలు పొందలేని నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిదని అన్నారు

ఘనంగా వినాయక విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు



వరసిద్ధి వినాయక దృశ్యం

అమరాపురం లో హిందూ మహాగణపతి దృశ్యం.

అమరాపురం ఆగస్టు 28 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురం నందు వరసిద్ధి వినాయక మరియు హిందూ మహాగణపతి ప్రతిష్టాపన కార్యక్రమాలు వైభవంగా జరిగాయి .ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పాల్గొని అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక మంటపాలలో వినాయక విగ్రహాలను ప్రతిష్టాపన చేశారు. అర్చకులు విశేష పూజలను నిర్వహించారు. అదేవిధంగా విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని హలుకూరు గ్రామంలోని హలుకూరు వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైభవంగా వినాయక ప్రతిష్టాపన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమం నందు కమిటీ సభ్యులు పాల్గొని విశేష పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

ఆత్మహత్య చేసుకున్న నవీన్ కుమార్

గుడిబండ ఆగష్టు 28 ప్రభాతవార్త

మండలంలోని కురుబరపల్లి గ్రామానికి చెందిన నవీన్ కుమార్ (33) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గత మూడు నెలలుగా నవీన్ కుమార్ కడుపు నొప్పితో బాధపడుతూ ప్రవేట్ డాక్టర్లతో చికిత్స పొందిన కూడా కడుపు నొప్పి తగ్గకపోవడంతో బుధవారం రాత్రి మల్బరీ పంటకు ఉపయోగించే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు భార్య భవ్య గుడిబండ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుళ్ళాయప్ప తెలిపారు.

వినాయకచవితి వేడుకల్లో పాల్గొన్న ఎంపి

ఎంపిని సన్మానిస్తున్న నిర్వాహకులు

గోరంట్ల, ఆగస్టు 28 ప్రభాతవార్త

వినాయకచవితి పండుగ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని మరెప్పవీధిలో ఏకదంతా వినాయక సేవాసమితి ఆధ్వర్యంలో వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏకదంతా వినాయక సేవాసమితి ఆధ్వర్యంలో ఎంపిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, నీలకంఠరెడ్డి, వెంకటరంగారెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ, బొట్టు శ్రీనివాసులు, శంకర్, వెంకటాచలం, శ్రీనివాసులు, బాలకృష్ణ, శేఖర్, నరేంద్ర రాయల్, కార్తీక్, అభిషేక్కుమార్, ముస్తఫా, వినోద్, సోమశేఖర్, సునీల్కుమార్, రామస్వామి, రవీంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సర్దుబాటు పేరుతో...స్మార్ట్‌మీటర్లు మాకొద్దు

గోరంట్ల, ఆగస్టు 28 ప్రభాతవార్త

వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం కమిటీ సభ్యులు అంజలి అధ్యక్షతన విద్యుత్ అమరవీరులకు నివాళులు తెలిపి అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అంద చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యుత్ అమరవీరుల సాక్షిగా రాబోవు కాలంలో స్మార్ట్‌మీటర్లు, సర్దుబాటు మరియు ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో కూటమి ప్రభుత్వం వినియోగదారులకు ఆర్థిక భారాలు మోపి అంబానీ, ఆదానిలకు ఊడిగం చేస్తున్నదని దీనికి వ్యతిరేకంగా పెద్దఎత్తున ప్రజలను భాగస్వామ్యం చేసుకుని పోరాటాన్ని కొనసాగిస్తామని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు స్మార్ట్‌మీటర్లు ధ్వంసం చేయండని పిలుపునిచ్చిందని నేడు దానికి విరుద్ధంగా స్మార్ట్‌మీటర్లు తీసుకురావడం ఎంతవరకు సమంజసమన్నారు. అందుకనే భవిష్యత్తులో స్మార్ట్‌మీటర్లు, ట్రూ అప్ చార్జీలు, సర్దుబాటు చార్జీలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున పోరాడుతామని తక్షణం ఉపసంహరించుకోవాలని రాతపూర్వకంగా తహశీల్దార్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ముత్యాలప్ప, వెంకటలక్ష్మమ్మ, మీసాల ఆంజనేయులు, లోకేష్, బర్కర్, నంజుండప్ప, మణి, రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలర్పించిన అమరవీరులకు జోహార్లు

అమరవీరులకు జోహార్లు అర్పిస్తున్న సిపిఐ నాయకులు

సోమందేపల్లి ఆగస్టు 28 ప్రభాతవార్త

బషీర్ బాగ్ విద్యుత్ ఉద్యమంలో అసలు బారిన అమరవీరులకు జోహార్లు, అర్పించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక మండల కేంద్రంలో పాత హైస్కూల్ నందు విద్యుత్ చార్జీలు వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా ఆగస్టు 28, 2000 సంవత్సరంలో సాహిద్ చౌక, బషీర్ బాగ్ వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరులకు, 25వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగిందని, ప్రభుత్వ విధానాల వ్యతిరేక పోరాటంలో ప్రజల కోసం తృణప్రాయంగా ప్రాణాలర్పించిన మీకు మా విప్లవ జోహార్లు మీ త్యాగాలు వృధా కానివ్వమని మీరు చూపిన సమరశీల బాటలో రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తున్న మోడీ అదాని అనుకూల విద్యుత్ సంస్కరణలు పెంచిన విద్యుత్ చార్జీలు ట్రూ, ఆప్ చార్జీలు స్మార్ట్ మీటర్లు తదితర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని ప్రతిజ్ఞ చేపడుతాం, జోహార్ కామ్రేడ్, రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి, అమరులైన కామ్రేడ్స్కు నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలస్వామి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రాజగోపాల్, సహాయ కార్యదర్శిలు, ఎస్ చాంద్ బాషా అంజనమ్మ, మండల కమిటీ సభ్యులు గంగరాజు, చంద్రశేఖర్, ముబారక్, మహిళా నాయకురాలు నూర్జాన్ నారాయణస్వామి మారుతి తదితరులు పాల్గొన్నారు.

ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ

అగళి, ఆగస్టు 28 ప్రభాతవార్త

భూమి పూజ చేస్తున్న ఎంపిపి జడ్పిటిసి

అగళి మండలం లో ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్యను ప్రజలు ఎదుర్కో కూడదన్న ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే ఎంఎస్. రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి చొరవ తీసుకుని నిరంతరం ప్రజల కష్టాలను తొలగించడానికి కృషి చేస్తున్నారని జడ్పిటిసి ఉమేష్, ఎంపిపి రేణుకా కామరాజు అన్నారు. హెచ్‌డి హళ్లి పంచాయితీలో 33 లక్షలతో ఇంటింటికీ కొళాయి ద్వారా మంచి నీరు ఇవ్వడానికి ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మించడానికి భూమి పూజ చేశారు. జెజిఎస్‌వై కింద ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేసింది. ఏ ఒక్క గ్రామంలో కూడా తాగునీటి సమస్య ఉండకూడదని ప్రభుత్వ నిర్ణయంతోపాటు ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నిర్ణయించుకున్నారని, ఆ దిశగా ప్రజల కోసం పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, జడ్పిటిసితోపాటు కన్వీనర్ తిప్పేస్వామి, కోడిపల్లి సర్పంచు నరసింహమూర్తి, హెచ్‌డి హళ్లి సర్పంచు రామకృష్ణప్ప, మాజీ సర్పంచు చలపతి, నాయకులు శివన్న, దేవరాజు, భూతరాజు,మంజునాథ్,తెలుగుదేశంపార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహావిష్కరణకు ఆత్మీయ ఆహ్వానము : మంత్రి సవితమ్మ

సోమందేపల్లి ఆగస్టు 28 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని స్థానిక దర్గా సర్కిల్లో దివంగత నేత పరిటాల రవీంద్ర కాస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని అందుకోసం ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ , చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ పిలుపునిచ్చారు ఈ నెల 30న ఉదయం 9గంటలకు పెనుకొండ పట్టణంలోని దర్గా సర్కిల్ నందు పరిటాల రవీంద్ర 67వ జన్మదినము సందర్భంగా ఆయన కాంస్య విగ్రహవిష్కరణ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమములో కూటమి నాయకుల, పరిటాలరవితో కలిసి పనిచేసిన టీడీపీ సీనియర్ నాయకులు, అభిమానులు,రేషన్ డీలర్లు, మహిళ నాయకురాళ్ళు, బూత్ కన్వీనర్లు,క్లస్టర్ ఇంచార్జీలు,యూనిట్ ఇంచార్జీలు, కార్యకర్తలు, ప్రజలు అందురు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

చెక్కులు అందజేస్తున్న మంత్రి సత్య కుమార్

ధర్మవరం రూరల్ ఆగస్టు 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ గురువారం ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో ధర్మవరం నియోజకవర్గానికి చెందిన 58 మంది లబ్ధిదారులకు రూ.55 లక్షల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి (దిలీళినీ) చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, వైద్య సంబంధిత అత్యవసర పరిస్థితులను ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. అదేవిధంగా ధర్మవరం నియోజకవర్గ ప్రజల ఆరోగ్య భద్రత మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోంది. గత 14 నెలలలో ముఖ్యమంత్రి సహాయ నిధి మరియు ఎల్ఓసిల ద్వారా ఇప్పటికే 3.96 కోట్ల ఆర్థిక సహాయం అందించాం. ఇవాళ్టి పంపిణీ అయిన 55 లక్షలు కలిపి ఇప్పటి వరకు మొత్తం 4.51 కోట్లు లబ్ధిదారుల ఆరోగ్య సంరక్షణ కోసం అందించామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతోపాటు జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, తాడిమర్రి మండల అధ్యక్షులు రామ్మోహన్, ముదిగుబ్బ మండల అధ్యక్షులు అంజన్ రెడ్డి, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, గిర్రాజు నగేష్, పోతుకుంట రాజు, జూటూరు వెంకటేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పి.రొప్పలల పిహెచ్సి భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి సవిత

- ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసిన మంత్రి సవిత తెదేపా నాయకులు
- పంచాయతీ కేంద్రాలలో ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు.
- వైసిపి నాయకులు అనవసర రాద్ధాంతం మానుకోండి లేకపోతే తగిన గుణపాఠం చెప్పాల్సి ఉంటుంది.

రొద్దం. ఆగస్టు 28 ప్రభాతవార్త

పెద్దమంతూరు పంచాయతీ పి రొ ప్పాల గ్రామంలో రెండు కోట్ల రూపాయలతో పీహెచ్సీ భవన నిర్మాణానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత భూమి పూజ చేయడం జరిగింది చాలాకాలంగా పెద్దమంతూరు చుట్టుపక్కల గ్రామాలకు వైద్య సేవలు అందుబాటులో లేక ఇతర ప్రాంతాలకు వెళ్లి వ్యయ ప్రయాసలతో వైద్యం చేయించు కొనేవారు నాయకులు అక్కడ పరిస్థితి మంత్రి సవిత దృష్టికి తీసుకువెళ్లారు వెంటనే స్పందించి అధికారులతో నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ఈరోజు భూమి పూజకు శ్రీకారం చుట్టారు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అధికారులు కార్యకర్తలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రతి పంచాయతీలోనూ ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి పంచాయతీలను యుగపురుషుడు బీసీలకు ఆరాధ్య దైవం ఎన్టీఆర్ విగ్రహాలను ఏర్పాటు చేస్తామని మంత్రి సవిత తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి సవిత రొప్పాల గ్రామంలో నందమూరి తారక రాముని విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసి అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ త్వరలోనే ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి హిందూపురం ఎమ్మెల్యే మనకు ఇష్టమైన నటుడు నందమూరి బాలయ్య చేతుల మీదుగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేయించబోతున్నామని ఇక్కడే నాయకులు చాలా పట్టుదలకు పనిచేసి ఎంపీ ఎమ్మెల్యేకు మంచి మెజారిటీ వచ్చే విధంగా కృషి చేశారని మీ ఋణం ఎప్పటికీ తీర్చుకోలేనిది మీ పంచాయతీకి ఇప్పటికే రెండు కోట్ల నిధులు వెచ్చించి పనులు చేపట్టామని త్వరలోనే నీటి సమస్య డ్రైనేజీ ఇతరత్రా కార్యక్రమాలు చేపట్టి సమస్యలు లేని గ్రామాలుగా తయారు చేస్తామని తెలియజేసింది. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు నరహరి మాధవ నాయుడు చిన్నప్పయ్య వెంకటరామిరెడ్డి చంద్రమౌళి నరసింహమూర్తి ఈసీ హరీష్ వీరాంజనేయులు శ్రీనాథ్ చౌదరి అరుణ్ కుమార్ రెడ్డి పవన్ కుమార్ రామచంద్ర మారెప్ప అశ్వర్థ నారాయణ చంద్రశేఖర్ రవి కృష్ణప్ప నరసింహమూర్తి రుద్ర ప్రసాద్ రామకృష్ణ బీజేపీ నాయకులు వేణుగోపాల్ తిప్పేస్వామి పవన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించండి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఫైరోజ్ బేగం

బత్తలపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫైరోజ్ బేగం సూచించారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఫైరోజ్ బేగం బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని, ఫార్మసీ గదిలోని మందుల వివరాలు, స్టాకును తనిఖీ, ఓపి రిజిస్టర్, ఆన్లైన్లో ఈ హెచ్ ఆర్ నమోదు, ల్యాబ్లో రక్తపరీక్షల వివరాలు తనిఖీ చేశారు. పీహెచ్సి వైద్యాధికారి అరుణ్ కుమార్ తో జరుగుతున్న ఆరోగ్య కార్యక్రమాల వివరాలు, వాటి ప్రగతిని గురించి చర్చించారు. అందులో భాగంగా ప్రధానమంత్రి మాతృ సురక్షిత్ అభియాన్ లో గర్భవతుల నమోదు, వారికి అందించేటువంటి సేవలు, గర్భవతుల, పిల్లల వ్యాధినిరోధక టీకాల ప్రగతి, టిబి లెప్రసీ వ్యాధుల నివారణ, సీజనల్ వ్యాధుల నివారణ, గర్భవతులకు అభ ఐడిల నమోదు చేయడం గురించి ప్రశ్నించారు. 70 సంవత్సరాల దాటిన వారికి పి ఎం జె ఏ వై క్రింద రిజిస్ట్రేషన్ చేయడం,హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య పరిక్షలు, స్కూలు, అంగన్వాడి కేంద్రాల పిల్లల ఆరోగ్య పరిక్షలు గురించి ఆరాతీశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారిణి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, అన్ని ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహించి, మంచి పురోగతి సాధించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

ఉపాధ్యాయుడికి సన్మానం

గుడిబండ ఆగష్టు 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని మోపురుగుండు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఎన్ అశోక్ కుమర్ రొద్దం మండలానికి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా గత నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వహించి విద్యార్థుల అభివృద్ధికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయుడు అశోక్ కుమర్ ను మోపూరుగుండు గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవి చంద్ర కుమార్ ముఖ్య అతిథిగా హాజరై అశోక్ కుమార్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యలు నందిని, అదినారాయణ, పాఠశాల కమిటీ చైర్మన్ శివ లింగప్ప, వైస్ చైర్మన్ నేత్రావతి , కృష్ణమూర్తి, ప్రభాకర్, కరినింగప్ప, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న దృశ్యం

వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, ఆగస్టు 28 ప్రభాతవార్త

పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

విఘ్నాలు తొలగించి శుభాలు చేకూర్చే వినాయకుడికి వెంకటాపురంలోని నివాసంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞానం, బుద్ధి, ధైర్యం ప్రసాదించే గణనాధుడిని రాష్ట్రం సుభిక్షంగా ప్రజలు సంతోషంగా ఉండేలా చూడాలని కోరుకోవడంతో పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్‌కి, మంత్రి నారా లోకేష్ బాబుకి, రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు, రాష్ట్ర, దేశ ప్రజలందరికి రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

వాడ వాడలా కొలువుతీరిన గణనాథులు

ఏర్పాటు చేసిన గణనాథుడు, గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి మండల వ్యాప్తంగా గ్రామాలలో వాడ వాడలో బుధవారం గణనాథులు కొలువు తీరారు. గ్రామాలలో వీధి వీధినా వినాయక విగ్రహాలు వెలిశాయి. గ్రామాలలో మండపాలను ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను పెట్టి, విద్యుత్ దీపాలతో, రంగురంగుల పూలతో, ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాలలో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారికి కాయ కర్పూరాలు సమర్పించుకున్నారు. చెన్నేకొత్తపల్లి మండల వ్యాప్తంగా గురువారం సాయంత్రం ఏడు గంటల నుండి స్వామి వారి మంటపాల వద్ద నిర్వాహకులు అన్న ప్రసాదాలు భక్తులకు అందజేశారు. బుధవారం రాత్రి స్వామి వారి భక్తి గీతాలు ఆలపిస్తూ భజనలు, యువతి, యువకులు సాంస్కృతి కార్యక్రమాలు, భజనలు కోలాటం వంటి కార్యక్రమాలను యువకులు చిన్నారులు, భక్తి పాటలకు, డాన్సులు చేశారు. ఈ కార్యక్రమంలో తిలకించేందుకు మండపాల వద్దకు మహిళలు యువకులు పెద్ద ఎత్తున, తరలి వచ్చి కార్యక్రమాలను తిలకించారు.

వినాయకునికి ప్రత్యేక పూజలు

వినాయకుని విగ్రహాము వద్ద పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్,ఆగస్టు 28 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలము రాచనపల్లి పంచాయతీ సిండికేట్ నగర్ లోవినాయకచవితి పండుగను పురస్కరించుకుని వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజాలు నిర్వహించారు.వచ్చినభక్తాదులందరికి వినాయకుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని అర్చనలను చేసి తీర్థ ప్రసాదాలు అందజేసి, అనంతరం స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా వినాయక విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు

అనంతపురం రూరల్,ఆగస్టు 28 ప్రభాతవార్త

అన్నదానం చేస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన సిండికేట్ నగర్ లో గ్రామ సర్పంచ్ ఆంజనేయులు యాద

03ATP28_03ATP28.qxd 28-08-2025 PM 11:32 Page 1

ఘనంగా విహెచ్‌పిఎస్ 18వ ఆవిర్భావ దినోత్సవం
- పోరాటాలతోనే హక్కులు సాధించుకుందమ్ - విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి.ఓ.పెద్దన్న

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త

2007 ఆగస్టు 28న విశాఖపట్నంలో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో వీహెచ్పీఎస్ కమిటీని స్థాపించడం జరిగిందని విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న అన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆనాడు ఎన్నో ప్రభుత్వాలు మారిన వికలాంగుల జీవితాలు మాత్రం మారలేదని వికలాంగుల పెన్షన్ 75 రూపాయలు మాత్రమే ఇచ్చే వారిని ఇళ్లలో కూడ వికలాంగుల పట్ల చిన్నచూపు ఉండేదని సమాజములో వికలాంగుల పట్ల ఏమాత్రం గౌరవం ఉండేది కాదని ఇలాంటి వాటిని గుర్తించిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆనాడు వీహెచ్పీఎస్ అనే ఒక కమిటీని స్థాపించి వికలాంగులకు ఆత్మగౌరం కోసం వికలాంగులకు గుర్తింపు తీసుకురావడానికి దాదాపుగ వికలాంగుల కోసం నాలుగు నెలలు పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి నియోజకవర్గంలో ప్రతి మండలంలో అన్ని జిల్లాలను తిరిగి వికలాంగులకున్న సమస్యలను తెలుసుకుని ప్రభుత్వానికి సమాజానికి తెలిపే విధంగా ఎన్నో ఆందోళనలు నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు నేడు వికలాంగులకు పెన్షన్ 6000 10000 15000 తీసుకునేదానికి కారణమైందన్నారు. ఈ కార్య క్రమంలో జాతీయ నాయకులు సామ్రాట్ మధు, విహెచ్పి ఎస్ జిల్లా అధ్యక్షులు జానకిరామయ్య, విహెచ్పిఎస్ మహిళ అధ్యక్షురా లు జయమ్మ, మహిళ అధ్యక్షురా లు జగ్గుల స్వతంత్రకుమారి, వీహెచ్పీఎస్ నాయకులు వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేకలకుంట రామాంజ నేయులు, మల్లికార్జున, రెడ్డప్ప, ఎంజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చకారి, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విహెచ్‌పిఎస్‌రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ.పెద్దన్న

ఫెర్టిలైజర్ దుకాణాలపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల విస్తృత తనిఖీలు

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 28 ప్రభాతవార్త

అనంతపురము ఉమ్మడి జిల్లా విజిలెన్స్ అండ్ ఎంఫోర్సుమెంట్ అధికారి వై బి పి టి . ప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం అనంతపురము జిల్లా మరియు శ్రీ సత్య సాయి జిల్లాలలో ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించామని విజిలెన్స్ అధికారులు చెప్పారు. ఇందులో భాగముగా 6 ఎరువుల దుకాణాలలో తనిఖీలు చేయగా. తనిఖీలలో 3 ఎరువుల దుకాణాలలో భౌతిక నిలువలు, ఈ పాస్ మిషన్ లో వున్న నిలువలతో పోల్చి చూసినపుడు స్వల్ప వ్యత్యాసాలు గుర్తిం చామన్నారు. ఇది క్లాస్ 3 , 4, ఫ్ సి ఒ యాక్ట్, 1985 మేరకు 1.82 లక్షల విలువ గల వివిధ రకముల 6.85 మెట్రిక్ ఎరువులను తాత్కాలికంగా అమ్మకం నిలుపుదల చేయమని సంబంధిత వ్యవసాయాధికారుల ద్వారా నోటిసు ఇవ్వడం జరిగినది. యూరియాను కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు అమ్మడం, స్టాకు వున్నా నో స్టాక్ బోర్డు పెట్టడం లాంటివి చేసి రైతులకు ఇబ్బందులు గురిచేసిన ఎడలా సంబదిత బాధ్యులపై భారతీయ న్యాయ సంహిత చట్టం, 2023, ఎఫ్ సి ఒ, 1985 మరియు ఈసీ యాక్ట్ 1955 మేరకు కఠినమైన చర్యలు తీసుకోబడును అని ప్రాంతీయ నిఘా అధికారి వై బి పి టి ఏ . ప్రసాద్ హెచ్చరించారు. ఈ తనిఖీలలో డి.ఎస్.పి. ఎం.నాగభూషణం; సిఐ కే. శ్రీనివాసులు, వ్యవ సాదికారి జే. వాసు ప్రకాష్; డి సి టి ఓబి.సురేష్ కుమార్; ఎస్సై ఎస్.నరే ంద్ర భూపతి, విజిలె న్సు సిబ్బంది మరియు వ్యవసా యాదికా రులు సతీష్ నాయక్ లు పాల్గొన్నా

ఫర్టిలైజర్స్ దుకాణాలపై దాడులు చేసిన విజిలెన్స్ అధికారులు

ప్రైవేట్ స్కూల్ టీచర్ జగదీష్‌కి సగర యువసేన, యునైటెడ్ బ్లడ్ డోనర్స్ తరపున 35 వేలు ఆర్థిక సహాయం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త

యాక్సిడెంట్‌లో గాయపడి బ్రెయిన్ సర్జరీ చేయించుకున్న ప్రైవేట్ స్కూల్ టీచర్ జగదీష్‌కి సగర యువసేన, యునైటెడ్ బ్లడ్ డోనర్స్ తరపున 35 వేలు ఆర్థిక సహాయం అందించారు. చిన్నారులు నౌమిక, తనుష్, షమిక, నిశాంత్ చేతుల మీదుగా అందజేశారు. చిన్నారి నౌమిక తమ స్కూల్ టీచర్ జగదీష్‌కి సహాయం చేయాలి అనే ఆలోచనను స్ఫూర్తిగా తీసుకొని మా కుటుంబ సభ్యుల మరియు యునైటెడ్ బ్లడ్ డోనర్స్ మరియు సగర యువసేన సభ్యుల సహకారంతో 35 వేల రూపాయలు సేకరించాము ఇందులో ముఖ్యంగా చిన్నారులు నౌమిక తనుష్ షమిక నిశాంత్ వారి దాచుకున్న పాకెట్ మనీని మొత్తం సహాయం చేయడానికి అందజేయడం ఎంతో స్ఫూర్తిదాయకం. ఇప్పుడు కేవలం బ్రెయిన్ సర్జరీ మాత్రమే జరిగిందని, కాలికి ఆపరేషన్ త్వరలో చేయనున్నందున ఇంకా ఎవరైనా సహాయం చేయదలచిన వారు మమ్మల్ని సంప్రదించాల్సిందిగా కోరుతున్నామన్నారు.

ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యం

కొలువుదీరిన బొజ్జగణపయ్యలు
- వాడవాడలా నవరాత్రి ఉత్సవాలు

ఆత్మకూరు, ఆగష్టు 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో విభిన్న రూపాల్లో వినాయ కుడి విగ్రహాలు మండలపాల్లో కొలువుదీరాయి. ఈ సందర్భంగా భక్తులు విఘ్నేశ్వరుడి ప్రతిమలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు గణపతికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి భక్తి గీతాలతో సందడి చేశారు. ఆయా గ్రామాల్లో వినాయక మండపాలును అందంగా అలంకరించారు.

గ్రామాల్లో కొలువుదీరిన గణనాథులు

సోదర భావంతో గణేష్ నిమజ్జన వేడుకలను జరుపుకోవాలి
- గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల సమావేశంలో జిల్లా ఎస్పీ

కదిరి, ఆగస్టు 28 ప్రభాతవార్త

సోదర భావంతో మత సామరస్యానికి ప్రతీకగా ఈ వినాయక నిమజ్జన వేడుకలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ వి.రత్న సూచించారు. సెప్టెంబర్ 2న వినాయక నిమజ్జన వేడుకలు పట్టణంలో జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ గురువారం కదిరి పట్టణంలో పర్యటించారు. తొలుత విగ్రహాలు ఊరేగింపుగా వెళ్లే ప్రధాన రహదారులు ఉన్న అక్బర్య మసీదు, ఈద్గాను, ఆలంఖాన్ మసీదులను పరిశీలించి ముస్లిం మత పెద్దలతో మాట్లాడారు. మత సామరస్యానికి ప్రతీకగా అందరూ కలిసి మెలసి ఈ వేడుకలు జరుపుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అనంతరం హిందూపురంరోడ్డులోని శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మండపంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పట్టణంలో ఏడు రోజులపాటు జరుగుతున్న ఈ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించడంతోపాటు నిమజ్జన కార్యక్రమాన్ని కూడా ఎంతో భక్తి శ్రద్ధలతో క్రమశిక్షణతో నిర్వహించాలని ఎస్పీ కోరారు. నిమజ్జన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన నియమావాళి, తదితర అంశాలపై గణేష్ ఉత్సవ కమిటీ సబ్యులకు వివరించారు. వర్షాలు పడుతున్నందున వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ పరకరాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పట్టణంలో అన్ని మతాలకు చెందిన వారు ఉన్నారని, మత సామరస్యానికి ప్రతీకగా వేడు కలు జరుపు కోవాలన్నారు. సిసి కెమెరాలతో ప్రత్యేక నిఘాతోపా టు డ్రోన్ల ద్వారా నిరంత రం పర్యవేక్షిస్తామన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా అందరూ సహకరించాలన్నారు. సమావేశంలో ఆర్‌డిఓ వివిఎస్ శర్మ, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, డిఎస్పీ శివనారాయణస్వామి, సిఐలు డివి నారా యణరెడ్డి, నిరంజన్‌రెడ్డి, నాగేంద్ర, ఎస్ఐలు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముస్లిం మత పెద్దలతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

వినాయక చవితి సందర్భంగా ఘనంగా అన్నదాన కార్యక్రమం

వినాయకునికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

అన్నప్రసాద వితరణ చేస్తున్న దృశ్యం

కూడేరు, ఆగస్టు 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కరుట్ల పల్లి గ్రామంలో వినాయక చవితి పండుగ సందర్భంగా ఈడిగ కృష్ణవేణి, ఆమె కుమారుడు జనసేన మండల ఉపాధ్యక్షుడు ఈడిగ సాయికుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా జరిగింది. ఈ ఏడాది గత రెండు రోజులుగా స్థానిక ఆర్డీటి స్కూల్ దగ్గరలోని వినాయక మండపం ప్రాంగణంలో వారు గ్రామ పెద్దల సహకారంతో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి రోజు వందల మందికి అన్నదానం చేస్తున్న వారి కుటుంబ సభ్యులను స్థానిక ప్రజలు అభినందిస్తూ వారు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ప్రతిరోజు రాత్రిపూట ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాలను గుర్తు చేస్తూ చిన్న పిల్లలతో మహిళలతో ఆటల పోటీలు, మ్యాజిక్ షో, మి మిక్రీ, చిన్నారుల నృత్య ప్రదర్శన కార్యక్రమాలతో స్థానిక ప్రజలను రంజింప చేస్తున్నారు. అంబేద్కర్ వినాయక యూత్ సభ్యులు మాట్లాడుతూ.. ప్రతి ఏటా వినాయక చవితికి స్థానిక ప్రజలు సహకారం మరువలేనిదని ఈ కార్యక్రమాన్ని ముప్పై సంవత్సరాలుగా చేస్తున్నామని భవిష్యత్తులో సైతం అందరి సహకారంతో ఇలాగే కొనసాగిస్తామని సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

గణేష్ నిమజ్జనం దేవర చెరువులో నిర్వహించాలి

నంబులపూలకుంట, ఆగస్టు 28 ప్రభాతవార్త

వెలుగాళ్ళు ప్రాజెక్ట్ నందు గణేష్ విగ్రహాలను నిమర్జనం చే యడం నిషేదిం చడం జరిగిం దని గురువారం ఎన్‌పికుంట ప్రజ లతో పోలీసులు తెలియజే శారు. కావున ప్రజలు, భక్తులు ఇందుకు సహకరించి కొత్తరోడ్ దగ్గరలో బాలాజీ రైస్ మిల్ పక్కన ఉన్న దేవర చెరు వులో నిమజ్జన కార్యక్రమాలు జరుపుకోవాలని సూచించారు. అదే విధంగా భక్తాదులు పలు సూచనలు, జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సద రు చెరువు నందు నిమర్జం చేసుకొనుటకు గ్రామస్తులందరు ఒప్పుకోవడం జరిగింది.

గ్రామస్తులతో మాట్లాడుతున్న పోలీసులు

ఘనంగా ఎపిటిఎఫ్ కామ్రేడ్ సింగరాజు రామకృష్ణయ్య గారి 23వర్ధంతి..

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఉద్యమ నేత శ్రీ సింగరాజు రామకృష్ణయ్య 23వ వర్ధంతి సభ స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో సింగరాజు రామకృష్ణ ఉపా ధ్యాయ విద్యారంగానికి అందించిన సేవలు ఉపాధ్యా యుల హక్కులకై జరిపిన పోరాటాలగురించి ప్రస్తావిస్తూ ఆయనకు ఘన నివాళి అర్పిస్తూ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్, రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.నర్సింలు మాట్లాడుతూ..“బతకలేని బడిపంతులు“గా ఉన్న ఉపాధ్యాయులకు వారి ఆర్థిక, సామాజిక అంతస్తును పెంచే సౌకర్యాలను పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యూటీ ఉద్యమాలు, పోరాటాలే శరణ్యంగా సాధించిన ఉపాధ్యాయ ఉద్యమ నేత సింగరాజు రామకృష్ణయ్య అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నరేష్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్‌వలి, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ, జిల్లా ఆడిట్ కన్వీనర్ వన్నప్ప, నాయకులు ఎల్లప్ప, అడవిరాజు, శివారెడ్డి, తిప్పే స్వామి, హనుమంతు, సయ్యద్ భాష, నజీర్, షాషావలి, హరిహర నాథ్, సలీం భాష, నస్రుల్లా, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న ఎపిటిఎఫ్ నేతలు

రుశ్య సృంగముని స్వామివారిని దర్శించుకున్న బొమ్మనశ్రీరామిరెడ్డి

శింగనమల, ఆగస్టు 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీవృశ్య సృంగ మహాముని కొండపై వెలిసిన శ్రీవృశ్యసృంగ మహాముని స్వామివారిని గురువారం డిసిఎంఎస్ మాజీ డైరెక్టర్ బొమ్మనశ్రీరామిరెడ్డి దర్శించుకున్నారు. ఈ నెల 25వ తేది నుంచి చదువుతున్న భగవద్గీత, భాగవత పురాన పారాయణమును వారు విన్నారు. ఆయన వెంట ఈస్ట్ నర్సాపురం భాస్కర్, ముచ్చుకోట శ్రీకాంతరెడ్డి, దిద్దుకుంట భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరిపై వినాయకుడి ఆశీస్సులు ఉండాలి
- శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఆగస్టు 28 ప్రభాతవార్త

విఘ్నాలు తొలగించి శుభాలు తొలగించే వినాయకుడికి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పూజ లు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞానము, బుద్ధి ధైర్యం ప్రసాదించే గణనాథున్ని రాష్ట్రం సుభిక్షంగా, ప్రజలు సంతోషంగా ఉండేలా కోరుకున్నట్లు ఆమె తెలిపారు. నియోజకవర్గ ప్రజలం దరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

పి.నారాయణపురం, తిమ్మాపురంలో పొలం పిలుస్తోంది

కూడేరు, ఆగస్టు 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని పి నారాయణపురం, తిమ్మాపురం గ్రామ రైతు సేవాకేంద్రాల పరిధిలో గురువారం రైతుల అవగాహన కోసం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహిం చారు. ఇందులో అధికారులు కంది, వేరుశనగ, మొక్కజొన్నతో పాటు ఇతర పంటల పొలాలను ప్రత్యక్షంగా పరిశీలించి, రైతులకు సాంకేతిక సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడు తూ.. పంటలలో తగిన ఎరువులవాడకం, పురుగుమందుల వినియోగం, వ్యాధి నిర్వహణ చర్యలపైసూచనలు ఇవ్వడం తో పాటు పంట బీమా, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, పథకాల లబ్దిని పొందే విధానం గురించి రైతులకు వివరించారు. అలాగే వ్యవసాయ యంత్రీకరణ ద్వారా ఖర్చులు తగ్గించుకో వడందిగు బడులు పెంపుదలపై అవగాహనకల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవ సాయ అధికారి జి.సుభాకర్, ఏఈఓలు, విఏఏలు రాజ్‌కుమార్, జైప్రకాష్ నారాయణ, పి.నారాయణపురం గ్రామ పంచాయతీ సర్పంచ్, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు తమ సందేహాలను అడగగా అధికారులు రైతులకు సమాధానాలు తెలియజేశారు.

పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

స్వర్ణ ఆంధ్రా-స్వచ్ఛ ఆంధ్రాకు..సాంకేతిక పరిజ్ఞానం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన స్వర్ణ ఆంధ్రా-స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో బాగంగా ఇంటి అవరణంలో పరిశుభ్రతను పెంచేందుకు సాంకేతిక పరిజ్ఞానంచే నూతనంగా మ్యాజిక్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టుటకు 04 పైలట్ గ్రామాలు ఎంపిక చేయడమైనది. కుడేరు మండలంలో ముద్దాలపురం గ్రామము, పెద్ద వడుగూరు మండలంలో చిన్నవడుగూరు, గుమ్మగట్ట మండలంలో 75 -వీరాపురం, పామిడి మండలంలో నీళ్లూరులను గుర్తించినట్లు తెలిపారు. సదరు గ్రామాలలో అంచనాలు తయారు చేసి త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు వి.సలీం భాషా తెలియజేశారు.

సర్పంచులు అధైర్య పడకండి
- వచ్చే నెలలో 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల - రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి

శింగనమల, ఆగస్టు 28 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులు అధైర్య పడకండి, 15వ ఆర్థిక సంఘం నిధులు 1121 కోట్లు వచ్చే నెల మొదటి వారంలో పంచాయితీలకు విడుదల అవుతాయని అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, రాష్ట్ర పంచాయితీ రాజ్‌ఛాంబర్ కార్యనిర్వహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి పేర్కొన్నారు. గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నిధులపై పంచాయితీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి రాజేంద్ర ప్రసాద్, అనేక సార్లు ముఖ్యమంత్రిని కలిసి నిధుల కోసం అడగడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు స్పందించి పంచాయితీల అభివృద్ధి కోసం 1121 కోట్లు విడుదల కాబోతున్నాయని ఇందుకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

డేగల కృష్ణమూర్తి

CHANGE OF NAME

I, NERETY ARJUMAN BANU(Old Name) D/o C.Mahaboob, Residing at D.No: 6/1088-C5, Bhagya Nagar, Guntakal, Anantapur District, I have changed my name from NERETY ARJUMAN BANU (Old Name) to **ARJUMAN BANU** (New Name) Hence forth My Name Being Called as **ARJUMAN BANU** For all Purposes

సిపిఎం పార్టీ కార్యాలయంలో విద్యుత్ అమరవీరులకు నివాళులు

కూడేరు, ఆగస్టు 28 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో గురువారం విద్యుత్ అగత్యాయంతో మరణించిన కార్మికుల అమర వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. కృష్ణమూర్తి మాట్లాడుతూ.. పెంచి న విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని 2000 సంవత్సరం ఆగస్టు 28వ తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని బషీర్బాగ్‌లో జరిగిన పోరాటంలో తుపాకీ తూటాల కుబలైన కామ్రేడ్ బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్, రెడ్డి చిత్రపటాలకు పూలహార వేసి నీవాళులు అర్పించారు. ఆనాడు చంద్రబాబు ప్రభుత్వం పెం చినవిద్యుత్ చార్జీలు తగ్గించాలని అనేక పోరాటాలు చేసినప్ప టికీ విద్యుత్ చార్జీలు తగ్గించకపోవడంతో పెద్ద ఎత్తున ప్రజలు రైతులు వ్యవసాయ కూలీ లు మధ్యతరగతి ఉద్యోగులు మేధావులు వ్యతిరేకించారన్నారు. ఆపో రాటంలో చనిపోయిన కామ్రేడ్స్ ఆశయాలను ముందుకు తీసుకుపోతామని ప్రస్తుత ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచి స్మార్ట్ మీటర్లు ట్రూఆఫ్, చార్జీలు పేరుతో అదనపు భారం మోపుతున్నదని దీనిని వ్యతిరేకించి రానున్న కాలంలో సిపిఎం పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విద్యుత్ పోరాటాలకు శ్రీకారం చుడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు వెంకటేశులు, రాధాకృష్ణ, మేకల పెద్దన్న, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

డిఎస్సీ 2025 సెలక్షన్ జాబితా బహిర్గతం చేయాలి
- ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త

డిఎస్సీ 2025 సెలక్షన్ జాబితా బహిర్గతం చేయకుండా కాల్ లెటర్ అందిన వాళ్లను మాత్రమే సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు పిలవడం పట్ల అభ్యర్థుల్లో గందరగోళం ఏర్పడిందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ విమర్శించారు. ఈ సందర్భంగా నల్లపల్లి విజయ్ భాస్కర్ మాట్లాడుతూ.. గతంలో డీఎస్సీ నియామకాలు జరిపే సందర్భంలో మెరిట్ లిస్ట్ ఇచ్చాక సెలక్షన్ లిస్ట్ ఇచ్చి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపట్టి నియామకాలు చేపట్టడం జరిగిందని, ప్రస్తుతం దానికి భిన్నంగా సెలక్షన్ లిస్ట్ ఇవ్వకుండా కేవలం మెరిట్ జాబితా ప్రకారం కాల్ లెటర్ వచ్చిన అభ్యర్థులకు మాత్రమే సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి పిలవడం వల్ల డీఎస్సీ 2025 లో అవకతవకలు జరుగుతున్నాయనే అపోహలో అభ్యర్థులు ఉన్నారన్నారు. ప్రెసిడెన్సియల్ ఆర్డర్ 1975 మేరకు స్థానికులుగా పరిగనించాలని కోరారు.

నల్లపల్లి విజయ్ భాస్కర్

స్టాండింగ్ కమిటి సభ్యులు ఏకగ్రీవం లాంఛనమే

అనంతపురం ఆగస్టు 28 ప్రభాతవార్త

నగరపాలక సంస్థలో స్టాండింగ్ కమిటి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నిబంధనల ప్రకారం స్టాండింగ్ కమిటి ఎన్నికల కోసం నగర కమిషనర్ బాలస్వామి, కార్యాలయ కార్యదర్శి వై.రంగస్వామిలు ఈ నెల 22న నోటిఫికేషన్ విడుదల చేశారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ అనంతరం గురువారం నామినేషన్ల స్వీకరణ ఆఖరు రోజు గడువు ముగిసే సమయానికి డివిజన్‌ల వారీగా ఒక్కొక్కరే నామినేషన్ వేయడం, వేసిన నామినేషన్లు అన్ని సజావుగా వున్నాయి. దీంతో ఒక్కొక్కరు నామినేషన్‌లు డివిజన్ల వారీగా వేయడం వల్ల, ఎలాంటి పోటీలేదన్నది తేలిపోయింది. ఎవరైనా పోటీగా నామినేషన్ వేసి వుంటే ఈ నెల 5న ఎన్నికలు నిర్వహించాల్సి వుండేది. కావున ప్రస్తుతం నామినేషన్లు వేసిన వారందరూ స్టాండింగ్ కమిటి సభ్యులుగా ఏకగ్రీవం లాంఛనమని చెప్పవచ్చు. నామినేషన్‌లు వేసిన సభ్యులు 5వ డివిజన్ కార్పొరేటరు కె.జయలలిత, 9వ డివిజన్ కార్పొరేటర్ ఎం.దేవి, 11వ డివిజన్ కార్పొరేటరు పి.రామాంజినమ్మ, 15వ డివిజన్ కార్పొరేటరు మల్లికార్జున, 20వ డివిజన్ కార్పొరేటర్ బి.లావణ్యలు వున్నారు. వీరందరూ కూడా పోటీలో ఎవ్వరూ లేనందున స్టాండింగ్ కమిటి సభ్యులుగా ఏడాది పాటు వ్యవహరిస్తారు.

డిఎస్సీ అభ్యర్థులకు పోస్ట్ ఎంపికకు మరొకసారి అవకాశం కల్పించాలి - ఆపస్ నేతలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త

రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మాత్యులు నారా లోకేష్ ప్రత్యేక చొరవతో డీఎస్సీ ద్వారా రెండు పోస్టులకు ఎంపికకు అర్హత సాధించిన అభ్యర్థులకు వారికి ఇష్టమైన పోస్ట్ ఎంపిక చేసుకొనుటకు అవకాశం పునరుద్ధరించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కళ్యాణి, ఎర్రిస్వామి కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న డిఎస్సీ 2025 నియామకాలలో పలువురు ఉపాధ్యాయులు ఒకటి కన్నా ఎక్కువ పోస్టులకు ఎంపికైనట్లు తెలిపారు. డిఎస్సీ నియామకాల లో సెలెక్షన్స్ ఎస్‌జిటి స్థానాలకు ఎక్కు వగా, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు తక్కువగా జరుగుతున్నందున అభ్య ర్థులు కాపిటీషన్ తీవ్రత దృష్ట్యా దరఖాస్తు సమయంలో ఎక్కువ ఖాళీలు ఉన్న ఎస్‌జిటి స్థానానికి, తదుపరి ఎస్ఎ స్థానాలకు ఎంపిక ఆప్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జిటి రెండు పోస్టుల ఎంపికకు అర్హత సాధించారు. గతంలో జరిగిన ఉపాధ్యాయుల ఎంపిక డిఎస్సీలో ముందే పోస్ట్ ఎంపిక క్రమం కోలేదు. అభ్యర్థులు పరీక్షలో అర్హత సాధించిన తర్వాత మాత్రమే స్వీకరించడమైనది. ఎపిపిఎస్సీ, గ్రూప్ ఎగ్జామ్ ఒకే పరీక్షల ద్వారా పలు పోస్టులకు ఎంపిక జరుగుతున్న తరుణంలో మాత్రమే పోస్టు ఎంపిక క్రమం స్వీకరించేవారు. వేరు వేరు డిఎస్సీ పరీక్షల ద్వారా ఎస్‌జిటి, ఎస్ఎలుగా ఎంపికగు తరుణంలో పోస్ట్ ఎంపిక క్రమం ముందే స్వీకరించడం వలన అభ్యర్థులు నష్టపోతున్నారని ఆవేదన తెలియజేయుచున్నాము.

రాష్ట్రస్థాయి యోగాసనా పోటీలలో అనంత క్రీడాకారుల ప్రతిభ
- యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ అనంతపురం నేతలు

అనంతపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రస్థా

04ATP28_04ATP28.qxd 28-08-2025 PM 11:13 Page 1

ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో అర్ధరాత్రి తాగుబోతుల వీరంగం

- అడ్డుకోబోయిన వైద్య సిబ్బందిపై దాడి - రెండు గంటలపాటు విధులను బహిష్కరించిన వైద్యులు, సిబ్బంది - దాడికి పాల్పడిన వారిని కఠిన చర్యలు తీసుకోవాలి



తాగుబోతుల దాడిలో ధ్వంసమైన ఫర్నీచర్

ఆసుపత్రిని పరిశీలిస్తున్న ఐఎంఎ సభ్యులు, డిఎస్పీ

గాయపడిన సిబ్బందితో కలిసి నిరసన తెలుపుతున్న వైద్య సిబ్బంది

కదిరి, ఆగస్టు 28 ప్రభాతవార్త

పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం అర్ధరాత్రి తాగు బోతులు వీరాంగం సృష్టించి అడ్డుకోబో యిన వైద్య సిబ్బంది దాడికి పాల్పడ్డారు. ఇందుకు సంబంధించి వివరాలలోకి వెళ్తే.. కదిరి మున్సిపల్ ఫరిధి లోని కుటా గులలో పులివెందుల క్రాస్ బెల్టు షాపు వద్ద కుటాగులకు చెందిన దేవి శెట్టి అనిల్‌కుమార్, గణేష్ యాదవ్, రాజశేఖర్, వారి అనుచరులు అదే గ్రామానికి చెందిన గిరినాయక్, చాంప్లానాయక్, రెడ్డప్పనాయక్ వారి అను చరుల మధ్య ఘర్షణ చోటు చేసు కుంది. ఘర్షణలో గాయపడిన ఇరువర్గాల వారు ఆసుపత్రికి చేరుకున్నారు.

ఆసుపత్రిలో ఒక వర్గం వారికి వైద్యులు చికిత్స అందిస్తుండగా మరో వర్గం వారు విచక్షణ రహితంగా దాడి చేశారు. అడ్డు కునేందుకు యత్నించిన వైద్యులు, సిబ్బందిని మరో వర్గం వారు దాడి చేశారు. దాడిలో నర్సు బాలమ నెమ్మ చేయికి తీవ్రగాయమైంది. డిఎంఓ, సెక్యూరిటీ గార్డుల కాళ్లకు, చేతులకు తీవ్రంగా గాయాలయ్యాయి. రెండు వర్గాల వారు ఆసు పత్రిలో దాడులు చేసుకోవడంతో రోగులు, సిబ్బంది వణికి పోయారు. ఆసుపత్రిలో మందులు, ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. ధ్వంసం చేసిన దృశ్యా లను సీసి కెమెరాలో రికార్డు అయ్యాయి. రికార్డైన దృశ్యాల ఆధారంగా డాక్టర్ రుషితా రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు 9 మందిపై హత్య యత్నం కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న కదిరి డిఎస్పీ శివనారాయణరెడ్డి, పట్టణ సిఐ డివి.నారా యణరెడ్డి, మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ మధన్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైద్యులు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని జరిగిన సంఘటనను పరిశీలించారు. గాయ పడిన వైద్య సిబ్బందిని పరామర్శిం చి దాడి ఘటన వివ రాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. దాడి చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించమని డిఎస్పీ శివనారాయణ స్వామి వైద్యులకు భరోసా ఇచ్చారు.

దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి : వైద్య సిబ్బంది డిమాండ్ : ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో తాగుబోతులు వీరంగం సృష్టించి అడ్డుకోబోయిన వైద్యులు, సిబ్బం దిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఏరియా ప్రభుత్వ వైద్య శాల డాక్టర్లు, సిబ్బంది డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రభుత్వ వైద్య శాల ముందు వైద్యులు, వైద్య సిబ్బంది రెండు గంటలపాటు విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగి, గాయపడిన వారు ఆసుపత్రికి వచ్చిన వారికి చికిత్సలు అందిస్తున్నామని, ఆ సమయంలో ఇరు వర్గాల వారు మరోసారి దాడులకు తెగబడి అడ్డుకోబోయిన తమ సిబ్బందిపై దాడి చేయడం హేయమైన చర్య అని దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని దడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్ర మంలో డాక్టర్ హుస్సేన్, డాక్టర్ నాగేంద్రనాయక్, డాక్టర్ రుషితారెడ్డి, యూ నియన్ నాయకులు వేణుగో పాల్‌రెడ్డి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం మత్తులో యువకుల మధ్య జరిగిన గొడవ రాజకీయాలకు సంబంధం లేదు

- వైద్య సిబ్బందిపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు - జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పోలీసు ఔట్‌పోస్టులలో సిబ్బందిని పెంచుతాం - మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ వి.రత్న

వివరాలను అడిగి తెలుసుకుంటున్న జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

కదిరి, ఆగస్టు 28 ప్రభాతవార్త

మద్యం మత్తులో యువకుల మధ్య జరిగిన గొడవకు రాజకీయాలకు సంబంధం లేదని జిల్లా ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు. గురువారం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. గొడవలకు గల కారణాలను స్థానిక డిఎస్పీ శివనారాయణస్వామితో ఆరాతీశారు. అనంతరం గొడవలో గాయపడి వార్డులో చికిత్స పొందుతున్న బాధితులతో మాట్లాడి గొడవకు తీసిన కారణాలను కుటుంబ సభ్యులు, గాయపడిన వారి ద్వారా తెలుసుకున్నారు. ఇందులో ఎలాంటి రాజకీయం లేదని, తాగిన మైకంలోనే మాపై దాడి చేశారని, బాధితులు, వారి కుటుంబ సభ్యులు ఎస్పీకి తెలిపారు. ఈ సంఘ టన లో వైద్యులు, సిబ్బందితో మాట్లాడి ఈ గొడవ జరిగిన పరిస్థి తులను వారితో అడిగి తెలుసుకున్నారు. సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. ఆసుపత్రిలో నిన్న రాత్రి జరిగిన సంఘటన దురదృ ష్టకరం. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, ఇందు లో రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని ఎస్పీ అన్నారు. కుటాగుల గ్రామంలో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణ కారణం గానే బాధ తులు ప్రభుత్వాసుపత్రికి వచ్చారని, ఆ సమయంలో ఆసుపత్రిలో విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బందితోపాటు సెక్యూరిటీ గార్డుపై కూడా దాడికి పాల్ప డ్డారని, ఇరు వర్గాల మధ్య జరిగిన దాడిపై కేసులు నమోదు చేయడంతో పాటు వైద్యులు, వైద్య స్బిబ్బంది దాడి చేసిన వారిపై మరో కే సు నమోదు చేశామని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుం టున్నా మని ఇలాంటివి జరిగినప్పుడు ప్రజలు వెంటనే 100కు సమాచారం అందిం చాలన్నారు. మద్యం మత్తులో జరిగిన ఘర్షణకు కొన్ని మీడియా సం స్థల్లో రాజకీయ గొడవలం టూ వచ్చిన కథనాల్లో వాస్తవం లేదని ఈ ఘర్షణకు ఏ రాజకీయ పార్టీలకు సంబంధం లేదన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోపోలీస్ ఔట్ పోస్టుల్లో సిబ్బందిని పెంచుతామని ఎస్పీ స్పష్టం చేశారు. సమావేశంలో ఆర్డిఓ వివిఎస్ శర్మ, డిసిహెచ్ మధుసూధన్, డిఎస్పీ శివనారాయణస్వామి, ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ హుస్సేన్, వైద్యులు రుషితారెడ్డి, నాగేంద్ర నాయక్, సిఐలు నారాయణరెడ్డి, నిరంజన్‌రెడ్డి, నాగేంద్ర, ఎస్ఐలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీకి అన్ని విధాలా సన్నద్ధం కావాలి

- వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 28 ప్రభాతవార్త

ఎన్టీఆర్ భరోసా పథకం కింద సెప్టెంబర్ 1వ తేదీన పెన్షన్ల పంపిణీ చేసేందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీకి సంబంధించిన మరియు సివిల్ సప్లయిస్ సన్నద్ధతపై డిఆర్డీఏ పిడి శైలజ, ఎల్డిఎం, జడ్పి సిఈఓ, డిఎస్ఓ, ఆర్డీఓలు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, బ్యాంకు నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ఏపిఎంలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద సెప్టెంబర్ 1వ తేదీన తేదీన ఉదయం 7 గంటలకి పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం 30వ తేదీకల్లా బ్యాంకుల నుంచి నగదు విత్ డ్రా చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి బ్యాంకర్లతో మానిటర్ చేసి ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. లబ్ధిదారులకు నమస్కారం చేస్తూ మంచి మాటలతో గౌరవంగా పలకరించి ఆడియో వినిపించి పెన్షన్లను అందజేయాలన్నారు. పెన్షన్ల పంపిణీకి సన్నద్ధ తపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు శుక్రవారం మండల ప్రత్యేక అధికా రులు, సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాల న్నారు. పెన్షన్ల పంపిణీ దుర్వినియోగం జరిగితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పెన్షన్ల పంపిణీకి సంబంధించి ఐవిఆర్ఎస్ కాల్స్ ఫీడ్ బ్యాక్ ప్రతినెల రావడం జరుగుతుందని, అందులో నెగటివ్ ఫీడ్ బ్యాక్ రాకుండా జాగ్రత్తగా పెన్షన్లను పంపిణీ చేయాలన్నారు. ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి పెన్షన్ల పంపిణీ చేపట్టే ందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టా లని ఆదేశించారు. దీర్ఘకాలిక సెలవులో వెళ్లిపోయిన సచివాలయ ఉద్యోగు లకు సంబంధించిన నివేదిక అందించాలన్నారు. సివిల్ సప్లయిస్ సంబంధిం చి అన్ని ఎఫ్.పి షాపులకు పెండింగ్ లేకుండా రేషన్ సరుకులను వెంటనే అందజేయాలన్నారు. 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రకియను పూర్తి చేయాలన్నారు. ఒకటో తేదీన ఎఫ్.పి షాపుల ద్వారా రేషన్ పంపిణీ చేసేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్ కుమార్

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

సిఎం సహాయ నిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

కదిరి, ఆగస్టు 28 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన లబ్దిదారులకు మంజూ రైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ గురువారం స్థానిక రోడ్లు, భవనాల అతిథి గృహాల భవన ంలో లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెం కట ప్రసాద్ మాట్లాడుతూ.. పెన్షన్లపై వైసిపి నాయకులు దుష్ప్రచారం చేసు న్నారని, ప్రజలకు మంచి చేస్తుంటేనే కూటమి ప్రభుత్వంపై బురద చల్లడం తగదన్నారు. అంగవైకల్యం పేరుతో గత వైసిపి ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు దొంగ సర్టిపికెట్లను మంజూ రు చేయించుకుని అక్రమ పెన్షన్లు పొందారని, అలాంటి వారికే నోటీసులు అందజేస్తున్నారని, అర్హులైన ఏ ఒక్క లబ్దిదారునికి అన్యాయం జరగదని, రీ వెరిఫికేషన్ చేసి, ప్రతి ఒక్క నిజమైన లబ్దిదారునికి పెన్షన్ అందజేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అ న్నారు. పెన్షన్ పంపిణీలో లబ్దిదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, వివిధ మండలాల కన్వీన ర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వడ్డే రమణ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత

వడ్డే రమణ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహా యం అందజే స్తున్న వడ్డే వెంకటేశులు

అనంతపురం ఆగస్టు28 ప్రభాతవార్త

రూరల్ పరిధిలో రాజీవ్ కాలనీలో నివాసం వున్న వడ్డే రమణ గుండెపో టుతో మృతి చెందడంతో టిఎన్‌టి యుసి, వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డే వెంకటేశులు గురువారం పార్థి వదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యుల ను ఓదార్చాడు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేసి, ఎలాంటి ఆందోళన చెందవద్దని ధైర్యంగా వుండాలని, వడ్డెర్ల సంఘం అండగా వుంటుం దని మృతుని కుటుంబ సభ్యులక భరోసా ఇచ్చాడు. పరామర్శించిన వారిలో వడ్డే సిమెంటు పోలన్న, రంగయ్య తదితరులు వున్నారు.

భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి ఆగస్టు,28, ప్రభాతవార్త

జాతీయ రహదారుల విస్తరణ కోసం చేపట్టిన భూసేకరణ, అటవీ, పర్యావరణ అభ్యంతరాలు, లీగల్ క్లియరెన్స్ ప్రక్రియలను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ సంబందిత అధికా రులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కన్ఫరెన్సు హాల్ నందు జాతీయ రహదారుల విస్తరణకు భూసేకరణ, సోలార్ పార్క్‌లకు ఏర్పాటు తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ దేశంలో రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నా యన్నారు. జిల్లా పరిధిలో ప్రభు త్వ, ప్రయివేటు భూములను కొనుగోలు చేసి.. భూములు కోల్పోయినవారికి పరిహారం కూడా ఇవ్వడం జరుగు తోందన్నారు. జాతీయ రహదారులు, రైల్వే లైన్ల నిర్మాణం, వాటి అభివృద్ధికి అదనంగా చేపడుతున్న భూసేకరణ పనులను వేగవంతం చేయడం జరు గుతోందన్నారు. అలాగే.. రోడ్డు విస్తరణ ప్రాజెక్టు పనులకు సంబం ధించిన ప్రతిపాధనలు, అనుమతులకు సంబం ధించిన ఫైళ్లను రెవెన్యూ అధికారులు వేగవంతం చేయాలన్నారు. ఈ ప్రక్రియలో ఎదురయ్యే ఫారెస్ట్, పర్యావరణ అభ్యంతరాలు, సవాళ్లు, కోర్టు కేసులు సంబందిత అంశాలను దాదాపుగా అధిగమించామన్నారు. కాగా.. ఇంకా ఇంకనూ పెండింగ్ లోవున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో సోలార్ ప్రోజెక్టుల ఏర్పాటుకు భూసేక రణ వేగవంతం చేయాలని సంబంధిత అధికారులు, తహసీల్దార్‌లను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ముత్తవలకుంట, రామగిరి భూ బదిలీ ప్రతిపాదనలు ఆగస్టు 30లోపు క్లియర్ చేయాలన్నారు. మడకశిర పరిధిలో 1300 ఎకరాల ప్రతిపాదన భూమి డేటా సిద్ధంగా ఉందన్నారు. ఒక నెలలో పూర్తి చేయాలి. 11092025 నాటికి పురోగతి నివేదించాలనీ, ఎన్ పి కుంట మండలంలో 16,000 ఎకరాల భూమిని ఆగస్టు 30లోపు సర్వే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో.. పుట్టపర్తి, ధర్మవరం ఆర్డీవోలు సువర్ణ, మహేష్, ఎస్డిసి రామసుబ్బయ్య, ఎన్ హెచ్ ప్రాజెక్టుల ప్రనిధులు, ఫారెస్ట్, భూసేకరణ, రెవెన్యూ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యాలకు చికిత్సలు చేయించుకున్న 32 మంది లబ్ధిదారులకు 32.80 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

అందరూ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబంలో సంతోషం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు

అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, ఆగస్టు 28 ప్రభాతవార్త:

ప్రతి కుటుంబంలోనూ ఆరోగ్యం ఉంటేనే ఆ కుటుంబం సంతోషంగా ఉంటుందని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. తెలుగు దేశం పార్టీ ప్రజా వేదికలో అనారోగ్యాలకు ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్సలు చేయించుకున్న 32 మంది లబ్ధిదారులకు 32.80 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి బాటలు వేస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, పార్టీ కోసం ప్రజల కోసం పనిచేస్తున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తాను ఎప్పుడు కృతజ్ఞతగా ఉంటానని కార్యకర్తలు లేకపోతే పార్టీ మనుగడ అసాధ్యమని పేర్కొన్నారు. గడచిన ఐదేళ్ల కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అస్తవ్యస్త పాలనతో కళ్యాణదుర్గం అభివృద్ధి ముందుకు సాగలేదని ప్రజలు కార్యకర్తలు కూడా చాలా కష్టాలకో ర్చారని, అందుకే చంద్రబాబు నాయుడు సమర్థ పాలనతో కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడిపిస్తూ ప్రజాసంక్షేమం కోసం కృషి చేస్తున్నామన్నారు.

సూపర్ సెక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి సూపర్ హిట్ విజయోత్సవాలతో తమ ప్రభు త్వం ముందుకు సాగుతోందని అన్నా రు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో నాడు నేడు కార్యక్రమం సక్ర మంగా అమలు కాలేదని అందుకే చాలా ప్రభుత్వ పాఠశాలలు అసంపూర్తిగా భవనా లు ఆగిపోయి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో భాగం గానే పాలవాయి ప్రభుత్వం పాఠశాలలో ఆగిపో యిన భవన నిర్మాణాలను పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే గొంచిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో కూడా అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి అసంపూర్తిగా ఉన్న పాఠశాలల భవనాల దుస్థితిని తీసుకువెళ్లి వాటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధి చేయడానికి వచ్చామని ఇంతవరకు తాను తీసుకు న్న జీతం కూడా ఒక్క రూపాయి కూడా సొంతానికి వాడుకోలేదని, ఆ డబ్బు లను కూడా నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి వెచ్చిం చాలని సంకల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి ప్రతిపక్ష నేత కరణం రామ్మోహన్ చౌదరి మాజీ మున్సిపల్ చైర్మన్ వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై పి రమేష్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బోయ లక్ష్మీదేవి మండల కన్వీనర్లు గోళ్ళ వెంకటేశులు, ధనుంజయ, టీఆర్ తిప్పేస్వామి, శ్రీరాములు వివిధ మండలాల నుండి వచ్చిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీపై పేటెంట్ హక్కు తెలుగుదేశం పార్టీకే

- అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందజేయడం టిడిపి పాలనలోనే సాధ్యం - శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఆగస్టు 28 ప్రభాతవార్త

రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీపై పేటెంట్ హక్కు తెలుగుదేశ ం పార్టీకేనని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. గురువారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందజేయడం టిడిపి పాలనలోనే సాధ్యం. ప్రజల హక్కుగా పేదలకు భరోసాగా పింఛన్ వ్యవస్థను రూపొందించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒక్క అర్హుడికి కూడా పింఛన్ ఆపడం జరగలేదన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో వస్తున్న ఆధరణ చూసి ఓర్వలేక వైఎస్ ఆర్‌సిపి పింఛన్ల విషయంలో తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. గత ఐదేళ్ల వైసి పి పాలనలో అనర్హులకు, పార్టీ కార్యకర్తలకు పింఛ న్లు మంజూరు చేసి ఇప్పుడు అర్హుల పరిశీలనను పింఛన్లు తీసేశారని, వక్రీకరించి ప్రచారం చేస్తున్నారన్నారు. వాస్తవానికి ఇప్పటి వరకు ఒక్క అర్హులైన లబ్దిదారుని పింఛన్‌రద్దు కాలేదని ఆమె పేర్కొన్నారు. ప్రజలను మోసం చేస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్న వైసిపికి పెన్షన్లపై మాట్లాడే నైతిక హక్కు లేదని ఆమె పేర్కొన్నారు.

హిందూపురానికి అరుదైన ఘనత

ట్రోఫీని అందుకుంటున్న యజ్ఞశ్రీ, యజ్ఞదత్ బాడ్మింటన్ స్టేట్ చాంపియన్ గా యజ్ఞశ్రీ రన్నర్స్ గా యజ్ఞదత్

హిందూపురం ఆగస్టు 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో హిందూపురానికి చెందిన యజ్ఞ శ్రీ ఫైనల్ పోటీలో గెలుపొంది స్టేట్ ఛాంపియన్ గా ఘనత సాధించారు. ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు నెల్లూరులోని సుబ్బారెడ్డి కళాశాల క్రీడా ప్రాంగణంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఈవెంట్ కు 13 జిల్లాల నుంచి 280 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఫైనల్స్ పోటీలో తూర్పుగోదావరి నుంచి ప్రాతినిధ్యం వహించిన త్రిషిత తో జరిగిన హోరాహోరీ పోరులో 2321, 1021, 24 22 సెట్ల తేడాతో యజ్ఞ శ్రీ గెలుపొంది స్టేట్ ఛాంపియన్ ట్రోఫీని కైవసం చేసుకుంది. అదేవిధంగా మిక్స్డ్ డబుల్స్ పోటీలో తన సోదరుడు యజ్ఞ దత్ తో రన్నర్స్ గా నిలిచారు. మరోవైపు సింగిల్స్, రన్నర్స్ గా, డబుల్ పోటీల్లో కూడా రన్నర్స్ గా యజ్ఞ దత్ సత్తా చాటాడు. ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ద్వారకనాథ్ చేతుల మీదుగా విజేత ట్రోఫీలను అందుకున్నారు. కాగా 2014 డిసెంబర్ లో న్యూఢిల్లీలో జరిగిన నేషనల్ లెవెల్ స్కూల్ గేమ్స్ లో కూడా రన్నర్ గా యజ్ఞశ్రీ సత్తా చాటారు. కదిరికి చెందిన కోచ్ రాజేష్ శిక్షణలో ఈ ఇద్దరు చిచ్చరపిడుగులు బ్యాడ్మింటన్ రంగంలో అత్యుత్తమ ప్రదర్శన ఇస్తున్నారు. హిందూపురంలోని పద్మావతమ్మ, రాందాస్ కుమారుడు డిఆర్ వెంకటేష్, అశ్విని దంపతుల కు యజ్ఞశ్రీ, యజ్ఞ దత్తు కవల పిల్లలు. వీరిద్దరూ స్థానిక లోటస్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్నారు. బ్యాడ్మింటన్ పై ఎంతో ఆసక్తితో అనేక రాష్ట్ర జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని వీరు ప్రతిభను చాటుకున్నారు. జోన్, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ట్రోఫీలను సాధిస్తూ హిందూపురం ప్రాంత క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచారని ప్రశంసలు వస్తున్నాయి.

పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి సవిత

గురువులను గౌరవించి క్రమశిక్షణ అలవర్చుకుంటే ఉన్నతస్థాయి లభిస్తుంది. సమాజ సేవకే ఎస్ ఆర్ ఆర్ ట్రస్ట్.

రొద్దం. ఆగస్టు 28 ప్రభాతవార్త.

మండల పరిధిలోని పెద్దమంతూరు జడ్పీహెచ్ఎస్ స్కూల్ ను బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి పరిస్థితులను ఆరా తీశారు ఈ సందర్భంగా మంత్రి సవిత ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డైరీలు పంపిణీ చేసి ఉపాధ్యాయులను గౌరవిస్తే ఉన్నత స్థాయి కి ఎదుగుతారని తద్వారా మంచి చదువు క్రమశిక్షణ పెద్దల పట్ల గౌరవం వస్తుందని విద్యార్థులను ఉద్దేశించి తెలియజేయడం జరిగింది కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి ఒక్క ప్రభుత్వ పాఠశాలకు స్కూల్ బుక్స్ స్కూల్ డ్రెస్ విద్యార్థులకు తల్లికి వందనం ఫ్రీ బస్సు మంచి చదువు చెప్పడానికి గురువులు మన ఇంటిలో కంటే స్కూల్లో మంచి నాణ్యమైన భోజనం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చదివే విద్యార్థులకు ఎన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం దేశంలోనే ఆంధ్ర రాష్ట్రం ముందు వరుసలో ఉందని ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఎల్ల ప్పుడూ సమాజ సేవకే అంకితభావంతో పని చేస్తుందని ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకుని వస్తే